# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

బుధవారం | 25 | జూన్ | 2025 | పేజీలు: 7



## డ్రగ్స్‌కు వ్యతిరేకంగా
# ప్రజలతో కలిసి యుద్ధం


- వారం రోజుల పాటు నిర్వహించనున్న యాంటీ డ్రగ్ వీక్
- పాఠశాల విద్యార్థులకు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు
- అన్ని ప్రధాన కూడ ళ్ల వద్ద యాంటీ డ్రగ్ సోల్జర్ ఫోటో పాయింట్స్
- ప్రజలు, విద్యార్థులు పోలీసు లతో భాగస్వాములై మాదక ద్ర వ్యాలకు వ్యతిరేకంగా యు ద్ధం చేయాలని పిలుపు
- క్యూ ఆర్ కోడ్ స్కాన్‌తో యాంటీ డ్రగ్ సోల్జర్ సర్టిఫికెట్ అంద జేత
- స్థానిక సెయింట్ జోసెఫ్ పాఠశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన
- విద్యార్థులచే డ్రక్స్‌కు వ్యతిరే కంగా ప్రతిజ్ఞ
- విద్యార్థులతో కలిసి పోస్టర్ల ఆవిష్క రణ
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 24, (ప్రజా జ్యోతి):** మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ విద్యార్థులు జిల్లా పోలీసు యంత్రాంగం తో కలిసి యుద్ధం చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పి లుపునిచ్చారు. జిల్లాలో వారం రోజుల పాటు యాంటీ డ్రగ్ వీక్ నిర్వహించడం జరుగుతుంద ని, ఈ యాంటి డ్రగ్ వీక్ లో పాఠశాల విద్యార్థులకు డ్రగ్స్ కు వ్యతిరేకంగా వ్యాసరచన పోటీలు, చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ యాంటీ డ్రగ్ వీ క్ లో భాగంగా మంగళవారం ఉదయం స్థానిక సెయింట్ జో సెఫ్ కాన్వెంట్ పాఠశాల లో డ్రగ్స్ కు వ్యతిరేకంగా నిర్వహిం చిన అవగాహన కార్యక్రమం లో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథి గా పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్ పై కలిగే అనర్థాలను వివరిం చారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్, మాదకద్రవ్యాల జోలికి వెళ్ల కుండా ఉండాలని సూచించా రు. ముఖ్యంగా ప్రస్తుత సమా జం మాదకద్రవ్యాల బారినపడి ముఖ్యంగా యువత తమ జీవి తాలను నాశనం చేసుకుంటు న్నారని, డ్రగ్స్ వల్ల కుటుంబా లు రోడ్డున పడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని వివరించా రు. డ్రగ్స్ కు, గంజాయి కి సం బంధించిన ఎలాంటి సమాచా రం ఉన్న విద్యార్థులు డయల్ 100 కు ఫోన్ చేసి సమాచా రా న్ని అందించాలని తెలిపారు. విద్యార్థులతో కలిసి డ్రక్స్ ను వాడబోనని డ్రగ్స్ కు సంబం ధించిన ఎలాంటి సమాచారం అయినా జిల్లా పోలీస్ యం త్రాంగానికి సమాచారం అంది స్తామని ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి డ్రగ్స్కు వ్యతిరేకంగా ఉన్న పోస్టర్లను

..మిగతా 4లో



## అర్హత గల ప్రతి రైతుకు
# రైతు భరోసా



### తెలంగాణ రైతుల జీవితాలు భూమితో ముడిపడి ఉన్నాయి
### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 24 (ప్రజా జ్యోతి):** రైతు భరోసా పథకం ద్వారా రాష్ట్రంలోని అర్హత గల ప్రతి రైతు ఖాతాలు నగదు జమ చేయడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని సచివాలయం ఆవరణలో గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమం ద్వారా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ఇతర మంత్రులు, అధికారులతో కలిసి రాష్ట్రంలోని 1 వేయి 31 రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ

..మిగతా 2లో

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో
# ఘనంగా రైతు భరోసా సంబురాలు

### రైతులతో నేరుగా సిఎం రేవంత్‌రెడ్డి ముఖా ముఖి
### పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా



# అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా





(మొదటి పేజీ తరువాయి)...

రైతు భరోసా పథకంలో రాష్ట్రంలోని 1 కోటి 49 లక్షల ఎకరాలకు దాదాపు 70 లక్షల మంది రైతుల ఖాతాలలో 9 వేల కోట్ల రూపాయలు విజయవంతంగా జమ చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రైతుల జీవితం భూమితో ముడిపడి ఉందని, గత సంవత్సరం ఆగస్టు 15వ తేదీన రైతు రుణమాఫీ కార్యక్రమం ద్వారా 25 లక్షల 35 వేల 964 మంది రైతులకు 20 వేల 617 కోట్ల రూపాయలు అందించి రుణ విముక్తులను చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం ఉత్పత్తి జరిగిందని, కొనుగోలు కేంద్రాల ద్వారా కనీస మద్దతు ధరతో రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసి 48 గంటలలోగా సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరిగిందని, సన్నరకం వడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ అందించడం జరిగిందని తెలిపారు. సంవత్సర కాలంలో దాదాపు 60 వేల మంది నిరుద్యోగ యు-వతకు ఉద్యోగాలు కల్పించి ఎల్.బి. స్టేడియం వేదికగా నియామక పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. రైతులు నేరుగా వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమావేశమై వ్యవసాయంలో సాంకేతిక వినియోగంపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. 18 నెలల కాలంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్, రైతు భీమా, రైతు రుణమాఫీ, పంట కొనుగోలు, సన్నరకం వడ్లకు బోనస్ లలో మొత్తంగా 1 లక్షా 4 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. వ్యవసాయంలో వాణిజ్య పంటలను ప్రోత్సహిస్తూ అవసరమైన పనిముట్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు వేయడం జరుగుతుందని, తద్వారా ఉచిత విద్యుత్ అందడంతో పాటు మహిళలకు అదనపు ఆదాయం అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. గిరిజన రైతుల సంక్షేమం కోసం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని రాష్ట్రంలో ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఆర్థిక చేయూత ఇస్తూ ఒక సంవత్సరంలో 20 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు ఏకరూప దుస్తులు తయారు చేసేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ క్రింద స్వయం సహాయక సంఘాల మహిళలకు అవకాశం కల్పించి అదనపు ఆదాయాన్ని అందించడం జరిగిందని తెలిపారు. మహిళల ఆధ్వర్యంలో దాదాపు 1000 నూతన బస్సులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. మహిళలతో రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల ఐ.కె.పి. కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు నిత్యావసర సరుకులు, తాజా కూరగాయలు, పండ్లు, పాలు, గ్రుడ్లు అందించేందుకు మహిళల ఆర్థికాభివృద్ధికి అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద పేద రైతులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. వరితో పాటు లాభదాయకమైన పంటలు సాగు చేయడం, భూసారానికి అనుగుణంగా సాగు చేయవలసిన పంటలపై అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశం కల్పించి ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటు అందిస్తామని తెలిపారు. అన్ని రంగాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు జిల్లా కేంద్రంలోని జనకాపూర్ రైతువేదికలు నిర్వహించిన రైతునేస్తం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రావు, ఆసిఫాబాద్ వ్యవసాయ శాఖ అధికారి మిలింద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 44 రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను జిల్లాలో అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్.ఈ. శేషరావు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో పోలీసుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే

# పోలీస్ డ్యూటీ మీట్ సెలక్షన్స్ : ఎస్పీ జి జానకి షర్మిల






**నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 24 (ప్రజా జ్యోతి ):** పోలీసులు వృత్తిలో నైపుణ్యాన్ని ప్రతిభను వెలికి తీసేందుకే డ్యూ టూ మీట్ ను నిర్మల్ జిల్లాలో మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల తెలిపారు .నిర్మల్ జిల్లా ఏఆర్ హెడ్ క్వార్టర్స్ మంగళవారం ప్రారంభించిన సందర్భంగా ఎస్పీ మాట్లాడారు జిల్లా స్థాయిలో పోలీసు అధికారులు, సిబ్బందిలో ప్రతిభను వెలికితీసేందుకు పోలీసు డ్యూటి మీట్.. నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం సాధించాలని అలాగే న్యాయనిరూపణ సరైన, అధారాలు, నేర దర్యాప్తు చాల కీలకమైనదని జిల్లా ఎస్పీ జానకి షర్మిల వివరించారు తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులకు సిబ్బందికి జిల్లా స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కార్యక్రమాన్ని నిర్వహిచడం జరుగుతుందని అన్నారు. ఈ డ్యూటీ మీట్ లో పోలీస్ అధికారులు నిరంతరం నిర్వహించే విధులకు సంబంధించి వివిధ విభాగాలలో పోటీలు నిర్వహిస్తామన్నారు ఇందులో భాగంగా కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, హ్యాండ్లింగ్, ప్యాకింగ్ లిఫ్టింగ్, బాంబ్ డిస్పోజల్, పోలీస్ జాగిలాల విభాగంలో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్ విభాగాల్లో, ఫోటో వీడియో గ్రఫీ విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు

ఈ పోటీలలో రాణించినవారిని జోనల్ స్థాయి-ంలో నిర్వహించబడే పోలీస్ డ్యూటీ మీట్ కు ఎంపిక చేయడం జరుగుతుందని ఎస్పీ చెప్పారు పోలీస్ డ్యూటి లొ ని జిల్లా పోలీస్ సిబ్బంది అన్ని పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లాకి మంచి పథకాలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల తోపాటు ఇతర జిల్లా అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, డిఎస్పి ఇన్స్పెక్టర్ సమ్మయ్య,ఆర్ ఐ లు రామ్ నిరంజన్ రావ్(అడ్మిన్), శేఖర్, రమేష్, రామ క్రిష్ణ, ఆర్ ఎస్సై లు, డాగ్ స్క్వాడ్ బృందం పోలీసు సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## విశ్వశాంతి కోసం నవ చండీయాగం



**రామకృష్ణాపూర్, జూన్ 24,(ప్రజాజ్యోతి):** విశ్వశాంతిని కాంక్షిస్తూ రామకృష్ణాపూర్ పట్టణంలోని విజయ గణపతి దేవాలయంలో విశ్వశాంతి గణపతి రుద్ర నవ చండీయాగం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రజల్లో అవగాహన కల్పించడానికి పట్టణంలోని వేద పండితులు అర్చకులు కలిసి వీధుల్లో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తూ 2025 ఆగస్టు 14 నుండి 18 వరకు విశ్వశాంతి గణపతి రుద్ర నవ చండీ సహిత యాగం ధ్వజస్తంభ ప్రతిష్టాపన, సహస్ర కలిశాభిషేకం, సామూహిక హోమం విశ్వశాంతి లోక కళ్యాణం కోసం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. భక్తులు ఈ యాగం లో పాల్గొని పూజలు నిర్వహించిన కలశాలను 3016 రూపాయలు చెల్లించి పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి గురుస్వామి, వేద పండితులు, అయ్యప్ప స్వాములు, హనుమాన్ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం, సోనియగాంధీ చిత్రపటాలకు పాలాభిషేకం



**బేజ్జూర్ జూన్24(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి. సోనియా గాంధీ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సందర్భంగా సిర్పూర్ నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాచకొండ వర్ధన్ మాట్లాడుతూ రైతు భరోసా నిధులు తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు నిధులు విడుదల చేయడంతో రైతులకు ఎంతో న్యాయం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూష శంకర్. మార్కెట్ కమిటీ సభ్యులు ఆత్రం రాజారాం. పార్టీ నాయకులు సుంకరి విష్ణుమూర్తి చారి. కొట్రంగి శంకర్. మొర్లే హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత లేని డయాగ్నోస్టిక్ కేంద్రాలపై చర్యలు తీసుకుంటాం

**జిల్లా వైద్య శాఖ, ఆఫీస్ సూపరిడెంట్, సఫీయుద్దీన్**



**కాగజ్ నగర్ రూరల్: జూన్24( ప్రజాజ్యోతి):** కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని సాయి తేజ డిగ్రీ కళాశాలలో ఈ రోజు నిర్వహించిన, జిల్లా డయాగ్నొస్టిక్ ల్యాబ్స్, ల్యాబ్ టెక్నీషియన్స్ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్యశాఖ ఆఫీస్ సుపరిడెంట్ సాఫీయుద్దీన్, డి,డి,యం. శ్రీకాంత్, డివై డెమో.రవిదాస్, డివై.యస్.ఓ.రమేష్ చంద్ర, ఎ. ఎస్.ఓ.సందీష్ కుమార్, ఆయుష్మాన్ భారత్ తిరుపతిలు హాజరై ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా రిజిస్ట్రేషన్ లేని డయాగ్నొస్టిక్ కేంద్రాలను, అర్హత లేకుండా రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు అలాగే ఇప్పుడు వస్తున్న సీజనల్ వ్యాధులు పట్ల అందరూ అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా దృక్పథంతో పని చెయ్యాలని సూచించారు. కొమరం భీం జిల్లా క్లినికల్ ల్యాబ్, ల్యాబ్ టెక్నీషియన్ అధ్యక్షుడు. చునర్కార్ మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి, మాణిక్య రౌతు మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు నసీరుద్దీన్, జిల్లా కోశాధికారి గురజాల కార్తీక్, మరియు సీనియర్ టెక్నీషియన్లు అరుణ్, కృష్ణమూర్తి, శ్రీనివాస్,ఏజాజ్ ఖాన్, అశోక్, కౌసిక్, సత్యనారాయణ, ప్రశాంత్, చందన్ సాయి, పోసన్న, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ కార్యక్రమాల అమలు పకడ్బందీగా చేపట్టాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు




**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి జూన్ 24( ప్రజా జ్యోతి):** ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలును పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని సచివాలయం నుండి సి.సి.ఎల్.ఎ. కమిషనర్ లోకేష్ కుమార్, వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టియాన, వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్ రావు, గృహ నిర్మాణ శాఖ ఎం.డి. వి.సి. గౌతం, అటవీ అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల వేగవంతం, ఉచిత ఇసుక సరఫరా, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, వానాకాలం సీజన్ విత్తనాలు, ఎరువుల నిర్వహణ, వనమహోత్సవం - 2025 లక్ష్యసాధన, ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు, టి. బి. ముక్త్ భారత్– టి.బి. వ్యాధి నిర్మూలన అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అటవీ, గృహ నిర్మాణ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 2 లక్షల 30 వేలకు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించడం జరిగిందని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని, భారీ వర్షాలు ప్రారంభం కాకముందే లబ్ధిదారులు ఇండ్ల గ్రౌండ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుకను ఉచితంగా అందిస్తూ సీనరేజీ చార్జీలను రద్దు చేసిందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు పూర్తి చేసుకోవాలని, ఇప్పటివరకు రెండు పడక గదుల ఇండ్ల పథకంలో నిర్మాణ పనుల ఎం. బి. రికార్డులు నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించాలని తెలిపారు. ప్రధానమంత్రి ఆవాజ్ యోజన అర్బన్ 2.0 క్రింద 1 లక్ష 13వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుండి కనీసం 500 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ మొక్కలను పంపిణీ చేసి సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి జిల్లా ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసుకుని నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలలో పంట సాగులో ఎరువుల లభ్యతపై సమీక్ష నిర్వహించుకోవాలని, జూలై వరకు అవసరమైన నిల్వలు అందుబాటులో ఉందని, అవసరమైన మేరకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని, ఎరువుల నిల్వ లపై ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సంవత్సరం 1 లక్ష 25 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు జరిగేలా లక్ష్యం నిర్దేశించడం జరిగిందని, పంట లాభంపై రైతులకు అవగాహన కల్పించి సాగు విస్తీర్ణం పెరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ భారతి చట్టం లో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, సాదా బైనమా, ఆర్ ఓ ఆర్ సమస్యలు, పట్టాల మార్పిడి వంటి వివిధ సమస్యలపై అందిన దరఖాస్తులను ఆగస్టు 15వ తేదీ నాటికి పరిష్కరించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాలలో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి విష జ్వరాల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. టి. బి. ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలలో ప్రభావిత ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి చికిత్స అందించాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో మొదటి విడతగా 5 వేల 598 ఇండ్లు మంజూరు కాగా ఇప్పటి వరకు 1 వేయి 500 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, బేస్ మెంట్ స్థాయి వరకు పూర్తి చేసిన లబ్ధిదారుల ఖాతాలలో నగదు జమ చేయడం జరిగిందని, ఇందిరమ్మ ఇండ్ల కొరకు ఉచిత ఇసుకను అందిస్తున్నామని తెలిపారు. జూన్ 3వ తేదీ నుండి 20వ తేదీ వరకు జిల్లాలోని 14 మండలాలలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులలో వివిధ భూ సమస్యలపై 4 వేల 111 దరఖాస్తులు వచ్చాయని, ఇట్టి దరఖాస్తుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసి నోటీసులు జారీ చేసి విచారణ జరిపి త్వరగా పరిష్కరించినందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వన మహోత్సవం క్రింద ఈ సంవత్సరం జిల్లాకు నిర్దేశించిన 51 లక్షల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామని, వి. ఐ.పి. ప్లాంటేషన్ కొరకు ప్రతి మండలంలో స్థలాలను గుర్తిస్తున్నామని, శాఖల వారీగా ప్రతిరోజు మొక్కలు నాటేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వానాకాలం సీజన్ లో విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా ప్రతిరోజు పర్యవేక్షించడం జరుగుతుందని, అధిక ధరలకు విక్రయించకుండా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాకు 1000 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగుకు చర్యలు చేపట్టడంతో పాటు వానకాలం సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. టి. బి. ముక్త్ భారత్ లో భాగంగా రక్త పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, వ్యవసాయ శాఖ అధికారులు, గృహ నిర్మాణ శాఖ పి. డి. వేణుగోపాల్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ కామర్స్ అసోసియేషన్ ఆరవ వార్షిక సమావేశం

### డాక్టర్ కాంపల్లి శంకర్ పేపర్ ప్రజెంటేషన్


**బెల్లంపల్లి,జూన్ 24(ప్రజాజ్యోతి):** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ మంగళవారం తెలంగాణ విశ్వవిద్యాలయంలో జరిగిన కామర్స్ సమావేశంలో పరిశోధన పత్రాన్ని సమర్పించారు. తెలంగాణ కామర్స్ అసోసియేషన్ ఆరవ వార్షిక సమావేశం సందర్భంగా "వికసిత్ భారత్ 2047 ట్రాన్స్ఫర్ వే టు రూల్ ఆఫ్ కామర్స్లి అనే ప్రత్యేక సదస్సును నిర్వహించారు. తెలంగాణ విశ్వవిద్యాలయ కామర్స్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ప్రిన్సిపాల్ మరియు కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కాంపల్లి శంకర్ హాజరయ్యారు. "టూరిజం మీట్స్ ఫైనాన్స్.. గ్రీన్ ఇన్వెస్ట్మెంట్స్ ఫర్ ఏ సస్టేనేబుల్ ఫ్యూచర్" అనే అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పించారు. పర్యాటక రంగం.. ఆర్థిక రంగం.. పెట్టుబడి రంగం.. స్థిరమైన భవిష్యత్తు అనే అంశాల మేళవింపుగా పలు విషయాలు చర్చించారు. ఆయన ప్రస్తావించిన ఆయా విషయాలను ఈ సమావేశానికి హాజరైన ప్రముఖులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాల కిష్ట రెడ్డి, తెలంగాణ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి యాదగిరిరావు, రిజిస్టర్ ప్రొఫెసర్ మాదారపు యాదగిరి, డీన్ మరియు హెడ్ గోపిశెట్టి రాంబాబు ప్రొఫెసర్ పురుషోత్తం రావు ప్రొఫెసర్ చెన్నప్ప ప్రొఫెసర్ రవికుమార్ జాస్తి . అసిస్టెంట్ ప్రొఫెసర్ కె. రాజ్ కుమార్ డాక్టర్ జి .శ్రీనివాస్



ప్రొఫెసర్లు అసోసియేట్ ప్రొఫెసర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్లు యూనివర్సిటీ బోధన సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పిఎసి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

### టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రం



**ఖానాపూర్ జూన్ 24 (ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మంగళవారం హైదరాబాదులోని గాంధీ భవనంలో జరిగిన టీపీసీసీ పీఏసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మరోసారి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీనీ క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు,ఉపాధ్యక్షులు సభ్యులు తదితరులు ఉన్నారు.

# ఘణంగా రాణి దుర్గావతి వర్ధంతి



**ఇచ్చోడ రూరల్, జూన్ 24, (ప్రజా జ్యోతి):** మధ్యప్రదేశ్ రాష్ట్రం జబల్పూర్ గొండ్వాన రాజ్యం ఆదివాసి వీ రనారి రాణీ దుర్గవతి 461వ వర్ధంతిని ఇచ్చోడ మండల కేంద్రంలో ఆదివాసి గిరిజనులు ఘనంగా నిర్వహించారు. మం డల కేంద్రములోని రాణి దుర్గా వతి చౌక్ లో దుర్గావతి చిత్ర పటం కు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ బోథ్ డివిజన్ ప్రెసిడెంట్ ఆత్రం మహేందర్, నాయకులు సీడాం మురళీకృష్ణ , పుల్లేడు భీముడు, చాహకటి, జగపతి, మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం




**రామకృష్ణాపూర్, జూన్ 24,(ప్రజాజ్యోతి):** కోల్ బెల్ట్ ప్రాంత సీనియర్ జర్నలిస్ట్ మునీర్ మెమోరియల్ మెగా ఉచిత వైద్య శిబిరం పోస్టర్స్ ను మంగళవారం హైదరాబాదులో రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకట్ స్వామి చేతుల మీదుగా ఆవిష్కరించారు. వైద్య శిబిరం ఈనెల 29 ఆదివారం రామకృష్ణాపూర్ పట్టణంలోని అంగడి బజార్ వద్ద ఆఫీసర్స్ క్లబ్ లో ఉదయం 8 గం నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వాహకులు కరీంనగర్ రేనే హాస్పిటల్, క్యాతనపల్లి మున్సిపల్ 2వ వార్డు మాజీ కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రెనీ హాస్పిటల్ (కరీంనగర్) జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, పుల్లూరి సుధాకర్ పాల్గొన్నారు.

## బాసరలో రైతు భరోసా సంబరాలు



బాసర జూన్ 24 (ప్రజా జ్యోతి): నిర్మల్ జిల్లా బాసర మండలం కేంద్రంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి ఆదేశాల మే-రకు బాసర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బాసర మాజీ సర్పంచ్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలు నిర్వహించరు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఆనంద్ రావు పటేల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల పక్ష పార్టీ రైతు పక్షపారిటీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ లక్ష్మణరావు అల్జాపూర్ సుధాకర్ మల్కన్న యాదవ్ రాజు దేశాయ్ మల్లయ్య యాదవ్ ఫస్సి కృష్ణ. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతంగా బాధ్యతలు నిర్వహించాలి: జంగిల్ రవీందర్



మందమర్రి , జూన్ 24(ప్రజాజ్యోతి): మందమర్రి పట్టణ టి.బి.జి.కే.ఎస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పాత్రికేయుల పై ప్రతీకార చర్యలకు పాల్పడుతున్న పట్టణ కాంగ్రెస్ నాయకుడిపై పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని పట్టణ అధ్యక్షుడు జంగిల్ రవీందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జంగిల్ రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుడు సామాజిక మాధ్యమం వేదికగా సోమవారం మందమర్రి జర్నలిస్టుల ఆత్మాగౌరవం కించపరుస్తూ సందేశాలు పెట్టడం హేయమైన ఘటన అని అన్నారు. రాజకీయ నాయకులు ఎదుగుదలకు తోడ్పాటు అందిస్తూ, సమాజంలో ప్రజలు అలాగే వివిధ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టుల పై నిరంకుశంగా నియంతల వ్యవహరించడం ప్రభుత్వ పాలనకు పరాకాష్ట అని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పించడం మంచిది కాదని మంత్రి వివేక్ వెంకటస్వామి అలాంటి వ్యక్తులు సస్పెండ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీలో మంచి నాయకులు ఉన్నారని ఇలాంటి నాయకుల నియంత తీరు వలన ప్రజలు జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీలో మిగిలిన నాయకులు సామాజిక సమస్యల వలయంలో చిక్కి ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు.బాధ్యత గల పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉంటూ ఇలాంటి ఘటనల పై చర్యలు తీసుకోవాలని లేనియెడల సమస్యలను డీజీపీ దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. మేడిపల్లి సంపత్, కొంగల తిరుపతి రెడ్డి, మద్ది శంకర్, బర్ల సదానందం, అబ్బాస్, పుసాల ఓదెలు, బోరిగం వెంక టేష్, పల్లె నర్సింహులు, కనకం రవి, తోట సురేందర్, బెల్లం అశోక్, జితేందర్ రెడ్డి, సాగర్, మొగురం శ్రీనివాస్, అందే శ్రీకాంత్ పాల్గొన్నారు.

## డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రజలతో కలిసి యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)...





విద్యార్థులతో మరియు ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడే ఐ యామ్ ఎన్ యాంటీ డ్రగ్ సో ల్జర్ అంటూ విద్యార్థులతో కలి సి ఫోటో పాయింట్ లో ఫోటోలు దిగడం జరిగింది. విద్యార్థు లందరూ డ్రగ్స్ కు వ్యతిరేకంగా ఫోటో పాయింట్ వద్ద ఫోటోలు దిగి క్యూఆర్ కోడ్ తో యాంటీ డ్రగ్ సోల్జర్ సర్టిఫికెట్ను పొంది దానికి అనుగుణంగా ప్రవర్తిం చాలని సూచించారు. ఈ కా ర్యక్రమంలో ఆదిలాబాద్ డి ఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్లు బి సునీల్ కుమార్, సిహెచ్ కరుణాకర్ రావు, ప్రణ య్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

## రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్




బెల్లంపల్లి,జూన్ 24(ప్రజాజ్యోతి): గంజాయి, డ్రగ్స్ నిర్ములన కోసం ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని ఒక మంచి ఉదేశ్యంతో మత్తుపదార్థాల నిర్ములన వారోత్సవాలలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అందులో బాగంగా జైపూర్ మండలంలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్ ముఖ్య అతిదిగా పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, భవిష్యత్తు రోజుల్లో మాధకద్రవ్యాల నిర్మూలన నేటి తరం విద్యార్థుల చేతిలోనే ఉంది అని అన్నారు. విద్యార్థుల దృష్టి తమ భవిష్యత్తు జీవిత లక్ష్యం పై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సీపీ సూచించారు. గంజాయి డ్రగ్స్ అలవాటు వలన శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పాడు చేస్తుందని కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్ములన గంజాయి రహిత ప్రాంతమే లక్ష్యంగా రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మత్తుకు బానిస అవడానికీ అనేక కారణాలు ఉంటాయి పరిసరాల ప్రభావం, చెడు స్నేహితులు, సన్నిహితుల వలన చెడు మార్గాల వైపు వెళ్ళవద్దు. గంజాయి, డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత/ విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని తెలిపారు. ఈరోజు ఇక్కడ తెలుసుకున్న విషయాలను కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, బంధువులకు తెలియజేసి డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు ఎక్కువ సమయం స్కూల్స్, హాస్టల్ లలో ఉంటారు కావున ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. మీ మీ ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు. యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతూన్న వారిపై కేసులు నమోదు చేశాం అన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, సరఫరా చేసిన, సేవించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు అధికారుల తో కలిసి మాదక ద్రవ్యాలు, గంజాయి వాడకంపై పోస్టర్లను ఆవిష్కరించారు అనంతరం మేము డ్రగ్స్ తీసుకొము, బంధుమిత్రులు, చుట్టుపక్కల వారు, స్నేహితులు మాధకద్రవ్యాలకు అలవాటు పడకుండా వారిని చూసుకునే బాధ్యత మాదే అని డ్రగ్స్ వల్ల కలిగే అనార్థాల గురించి వారికి వివరిస్తాం " అని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లా రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్, నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, జైపూర్ ఎస్ ఐ శ్రీధర్, బీమారం ఎస్ఐ శ్వేతా, శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్, సిసి హరీష్, కస్తూర్బా ప్రిన్సిపాల్. ఫణి బాల, సాంఘిక సంక్షేమ ప్రిన్సిపాల్. కోలా నాగేశ్వరరావు, సాంఘిక సంక్షేమ కోటపల్లి ప్రిన్సిపాల్ బి. రమేష్ బాబు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, నార్కోటిక్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు భరోసా విజయోత్సవ సంబరాలు



జైనూర్,జూన్ 24(ప్రజా జ్యోతి): కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు రైతు భరోసా విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రుల ఫ్లెక్సీ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కుడి మేత విశ్వనాత్ రావు మాట్లాడుతూరాష్ట్ర చరిత్రలో తొలిసారి కేవలం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేసిన ఘనత ఇందిరమ్మ ప్రజాప్రభుత్వానిదేనని అన్నారు.ఎకరాకు 12,000 రైతు భరోసా1.49 కోట్ల ఎకరాలకు నిధుల విడుదల రైతులకు ఉచిత కరెంట్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం2 లక్షల రుణమాఫీ సబ్సిడీ గ్యాస్, సన్న బియ్యం ఇలా మరెన్నో సంక్షేమ పథకాలు అందిస్తుంది మన ప్రజా ప్రభుత్వం.రాష్ట్రంలో రికార్డు స్థాయిలో రైతు భరోసా నిధులవిడుదలచేసిందన్నారు.మొత్తం 67.01 లక్షల మంది రైతుల ఖాతాలలోకి 8284.66 కోట్ల రైతు భరోసా నిధులు జమ చేసినందుకు తెలంగాణ రైతంగం హర్షం వ్యక్తం చేస్తున్నారని,ఈ ఘనత సాధించడం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం. ప్రజల సంక్షేమం కోసం నిత్యం శ్రమిస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఎల్లపుడుఉండాలనికాంక్షిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జైనూర్ మండల అధ్యక్షులు అబ్దుల్ ముఖిద్,ఉపాధ్యక్షులు పెందోర్ ప్రకాష్, కాంగ్రెస్ యువ నాయకులుమెస్రంఅంబాజీరావు, మాజీ సర్పంచ్ ఆత్రం జలీమ్ షా,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పంద్ర శేకు, మండడి లింగు, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు షేక్ ఇస్లాం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుద్దాల శ్రీనివాస్,దండుగుల మహేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు సుద్దాల ఆనంద్, ,కొట్నాక దౌలత్ ,యూత్ కాంగ్రెస్ జైనూర్ మండల అధ్యక్షులు కోవ సిద్దేశ్వర్ వాసిమ్, రహీమ్, భుజంగ్ రావు, ఉయిక చందన్ శావ్, తదితరులు పాల్గొన్నారు,

## గుండ మన్విత జన్మదినం సందర్భంగా సాయి భోజన్

### బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ



బెల్లంపల్లి,జూన్ 24(ప్రజాజ్యోతి): బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు గుండ పూజిత రాజకుమార్ గార్ల ఆర్థిక సహకారంతో వారి కూతురు గుండ మన్విత పుట్టిన రోజు సందర్భంగా వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో ర్భిణులకు, బాలింతలకు, డయాలసిస్ రోగులకు,అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపు నిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగు తుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ పేర్కొన్నారు, ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల రాజేశ్వరి సేవకులు పోతురాజుల తిరుపతి, రావుల స్వామి, సాయి బాబా, దాతలు గుండ పూజిత, రాజకుమార్, గుండ శివకృష్ణ, మరియు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్ధ రహిత సమాజ ఏ ర్పాటుకు కృషి



జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో జూలై 24 (ప్రజా జ్యోతి):** మత్తు పదార్ధ రహిత సమాజ ఏర్పాటు కోసం బహుముఖ వ్యూహంతో కార్యాచరణను చే పట్టినట్లు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా వెల్లండించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్విని యోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వా రోత్సవాలలో భాగంగా మంగళ వారం జిల్లా కలెక్టర్ రాజార్షి షా మాదక ద్రవ్యాల దుర్వినియో గం అక్రమ రవా ణాను అరికట్ట డంతోపాటు వాటి వాడకం వ ల్ల కలిగే దుష్పరిణామల గురిం చి ప్రజల్లో చైత్యన్యం తీసుకు రావడం కోసం చేపడుతున్న కార్యక్రమల గురించి వివరించారు. అవగాహన, చైతన్యం తోనే వీటిని రూపు మాప గలు గుతామని పేర్కొన్నారు. ఎక్కు వగా యువకులు ఈ మత్తు ప దార్ధాల వైపు ఆకర్షితులై తమ భవిష్యత్తును నాశనం చేసు కుంటున్నారని అన్నారు. మొ దట ఆనందం, సరదాగా వాటి పట్ల ఆకర్షితులై క్రమంగా వాటికి బానిసలై వారి భవిష్యత్తు దుర్భరం చేసు కుంటున్నారని అనారు. అందుకే వీటి వల్ల కలి గే అనర్ధాలపై అవగాహన క ల్పించ డంతో పాటు, వీటిని అరికట్టడం కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం మిషన్ పరివర్తన కా ర్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపా రు. పాఠశాలలు, కళాశాలల్లో యాంటి డ్రగ్స్ కమిటీల ఏర్పాటు చేశామన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిస్తే ప్రజలు పోలీ సులకు తెలియ జేయాలని చెప్పారు. అందుకోసం ప్రత్యేకం గా టోల్ ఫ్రీ నెంబర్లు కూడా ఉ న్నాయని చెప్పారు. తెలంగాణ నార్కొటిక్ బ్యూరో నుండి ప్ర త్యేక 1098, 14446 టోల్ ఫ్రి నెంబర్లు అందుబాటులో ఉం టాయని, ప్రజలు ఎవరైనా ఈ నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. జిల్లాలో గుట్టుచప్పుడు కాకుండ గంజాయి సాగు చేసే దురలవా టు కూడా ఉందని, దీన్ని రూ పు మాపేందుకు జిల్లా అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటోందని చెప్పారు. మత్తు పదార్థాలకు బానిసలైన వారిని సాధారణ స్థితిలోకి తీసు కువచ్చేందుకు ఆదిలాబాద్ జిల్లాలోఈ సూపర్ స్పెషలాటి ఆ సుపత్రిలో ప్రత్యేకంగా డి అడిక్ష న్ సెంటర్ కూడా పని చేస్తోంద ని చెప్పారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల దుర్వినియో గం, అక్రమ రవాణాకు వ్యతి రేకంగా బహుముఖ వ్యూహం తో అవగాహన కల్పించినపుడే సమాజంలో చైతన్యం తీసుకు రాగలుగుతామన్నారు. పోలీ సు, వైద్యఆరోగ్య, విద్యా శాఖ సహా అన్ని ప్రభుత్వ శాఖల స మన్వయంతో జిల్లాలో మత్తు పదార్థాల దుర్వినియోగం, అ క్రమ రవాణాను అరికట్టె దిశగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కొన్ని మారుమూల ప్రాంతాలలో గంజాయి వం టివి సాగు చేస్తున్నారని, అ లాంటి వారిపై కేసులు నమోద వడమే కాకుండా ప్రభుత్వం ద్వారా చేకూరే లబ్ది కూడా అం దకుండా పోతుందని అన్నారు. మహిళలు, యువకులు అందరు కూడా జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా రూపుదిద్దడం కోసం జిల్లా యంత్రాంగానికి తోడ్పాటును అందించాలని పిలుపు నిచ్చారు. జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ఆకా శవాణి విశ్రాంత సంచాలకులు సుమనస్పతిరెడ్డి, ముఖ్య కార్యక్రమాధికారి కె.రామేశ్వర్ పాల్గొన్నారు.

# రైతుల పంట పెట్టుబడికి వెన్నుదన్నుగా రైతు భరోసా నిధులు

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 24 (ప్రజాజ్యోతి):** మంగళవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో జరిగిన రైతుభరోసా సంబరాల్లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రైతులతో మాట్లాడారు. హైదరాబాదులోని రైతునేస్తం వేదిక నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రితో పాటు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నిర్మల్ గ్రామీణ మండలంలోని న్యూ పోచంపాడ్ గ్రామ రైతు వేదికలో నిర్వహించిన రైతు భరోసా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని రైతులతో కలిసి వీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా పథకం ద్వారా విత్త నాలు, ఎరువులు, యాంత్రికరణ పనుల కోసం అవసరమైన పెట్టుబడి సహాయం అంది రైతులకు మేలు చేకూరుతుందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని 1లక్ష 85 వేల 116 మంది రైతుల ఖాతాల్లో 260కోట్ల 80లక్షల నిధులు జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, తహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానన్, రైతులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల నిర్మూలనలో
# ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి





చెట్లు ప్రాణవాయువు అంద జే స్తాయి

వారం రోజులపాటు డ్రగ్ నిర్మూ లనక ప్రత్యేక కార్యక్రమాల ని ర్వాహణ

సిబ్బందితో కలిసి హెడ్క్వార్టర్స్ నందు మొక్కలు నాటి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపు

పర్యావరణ అనుకూలతకు చె ట్లు నాటి - మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచన

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 24, (ప్రజా జ్యోతి):** మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు. వారం రోజుల పాటు జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలన సం దర్భంగా నిర్వహించే పలు కా ర్యక్రమాలలో భాగంగా మంగ ళవారం ఉదయం స్థానిక పోలీ స్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా ఎ స్పీ పోలీసు సిబ్బందితో కలిసి మొక్కలు నాటి డ్రగ్స్ కు దూ రంగా ఉండాలని పిలుపు ని చ్చారు. జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని సి బ్బందికి సూచించారు. మం గళ వారం హెడ్ క్వార్టర్స్ లో 100 మొక్కలు నాటి డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడాలని సి బ్బందికి సూచించారు. ఎట్టి ప రిస్థితుల్లోనూ ఆదిలాబాద్ జి ల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా రూ పుమాపే దిశగా పోలీసు సిబ్బం ది ప్రతి ఒక్కరు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రజ లు గంజాయి, డ్రగ్స్ పై ఎలాం టి సమాచారం అయినా డయ ల్ హండ్రెడ్ లేదా పోలీసు సి బ్బందికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పీ బి.సురేంద ర్ రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, రిజ ర్వ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్డ్ సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు

# గంజాయి మత్తు పదార్ధల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన సదస్సు



**రామకృష్ణాపూర్, జూన్ 24,(ప్రజాజ్యోతి):** యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను పాడు చేసుకోవద్దని పట్టణ ఎస్సై జి రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. రామకృష్ణాపూర్ పట్టణంలో మంగళవారం తవక్కల్ ఉన్నత పాఠశాలలో పోలీసుల ఆధ్వర్యంలో గంజాయి మత్తు పదార్థల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ రెండోవ డబ్ల్యూఎస్ఐ లలిత మత్తు పదార్థాలు వద్దు –ఆరోగ్యం, జీవితం ముద్దు' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి వారి విద్యార్థి దశ నుండె మత్తు పదార్థాల వలన కలిగే దుష్ఫలితాల గురించి తెలుసుకోవాలని అన్నారు. పట్టణంలో గంజాయి, డ్రగ్స్ అమ్మడం, సేవించడం లాంటి చట్ట వ్యతిరేక పనులు చేయవద్దని,శాంతి భద్రతలకు విఘతం కలిగించే పనులు చేయకుండా పోలీసులకు సహకరించాలని తెలిపారు. ప్రజారక్షణలో భాగంగా ప్రతిరోజు గంజాయి మత్తు పదార్థాలను నియంత్రణ కోసం పలు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు యువత చెడు వ్యసనాలతో పెడదారి పట్టకుండా స్వీయ నియంత్రణ ఎలా కలిగి ఉండాలనే అంశాలపై తవక్కల్ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ డబ్ల్యూ ఎస్ఐ రజిత, హెడ్ కానిస్టేబుల్ సంఘ సత్తయ్య, బ్లూ కోల్ట్ సిబ్బంది సురేష్, సునీల్ పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# రైతు భరోసా సంబురాలు



**బోథ్,జూన్ 24 (ప్రజా జ్యోతి):** సోనాల మండల కేంద్రం లో మంగళవారం రైతు భరోసా సంబురాలను రైతులతో కలిసి కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతు భరోసాని కొండలకు, బండలకు, గుట్టలకు, పుట్టలకు, రైతు బందు వేసింది, అని ఎద్దేవా చేశారు. కానీ ప్రజా ప్రభుత్వం నేడు నిజమైన సన్నకారు రైతంగానికి గత ప్రభుత్వం మోపి పోయిన అప్పుల భారాన్ని ఒకవైపు మోస్తూనే రైతు కండ్లల్లో ఆనందాన్ని నింపాలని చెప్పింది చెప్పినట్టుగా ఎకరానికి 6వేల చొప్పున 9 రోజుల్లో 9 వేల కోట్లు రూపాయలను ఒక కోటి 49 లక్షల 39 వేళ 111 ఎకరాలకు రైతు భరోసా వేసిన రైతు సంక్షేమ రత సారధి రేవంత్ రెడ్డి కి సోనాల మండల రైతాంగం ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండలం లోని వివిధ గ్రామాల రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## షీ టీం అవగాహనతో

# బాధితురాలుకి జరిగిన అన్యాయం బట్టబయలు

**నిందితుడిపై ఫోక్సో కేసు నమో దు**
**ఆదిలాబాద్ ఒకటో పట్టణ పో లీస్ స్టేషన్ లో బాధితురాలి తండ్రి ఫిర్యాదు, కేసు నమోదు**
**రూ 10 ఇచ్చి లైంగిక వాంఛ తీర్చుకున్న నిందితుడు**
**నిందితుడు బంగారిగూడ కు చెందిన జాదవ్ కృష్ణ అరెస్టు**
**వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో బి ఎన్ ఎస్, ఫోక్సో యాక్ట్ తో కే సు నమోదు**
**షీ టీం ఇన్చార్జ్ ఏఎస్ఐ బి సుశీల**



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 24, (ప్రజా జ్యోతి):** షీ టీం అవగాహనతో బాధితు రాలికి జరిగిన అన్యాయం బట్ట బయలు అయింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశా రు. ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో బాధితురా లు ఇచ్చిన పిర్యాదు మేరకు కే సు నమోదు చేశారు. బంగారు గూడాకు చెందిన జాదవ్ కృష్ణ అనే యువకుడిని అరెస్ట్ చేసి ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో పోక్సో, బి ఎన్ఎస్ చట్టాల కింద కేసులు నమోదు చేసిన ట్లు షీ టీం బృందం ఇంచార్జ్ ఎస్ఐ బి.సుశీల తెలిపారు. జి ల్లా వ్యాప్తంగా జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు షీ టీం బృందం వివిధ కళాశాలలో, పాఠశాలల్లో వి ద్యార్థిని విద్యార్థులకు మహిళ లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమా ల నిర్వహిస్తున్న సమయంలో ఆదిలాబాద్ పట్టణంలోని ఒక పాఠశాల లో షీ టీం బృందం మహిళల పట్ల విద్యార్థుల పట్ల గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై అ వగాహన కల్పిస్తున్న సందర్భం లో ఒక విద్యార్థిని షీ టీం బృం దాన్ని సంప్రదించి తనతో జరు గుతున్న అన్యాయాన్ని వివ రించింది. వెంటనే స్పందించిన షీ టీం బృందం కుటుంబ స భ్యులకు వివరాలను వెల్లడిం చి, తండ్రి ద్వారా ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయించగా నింది తుడు జాదవ్ కృష్ణలి సం జయ్, బంగారిగూడ కు చెంది న వ్యక్తి ప్రతిరోజు అమ్మాయికి చాక్లెట్లు, బిస్కెట్లు కొనిస్తూ మైనర్ అమ్మాయి పట్ల లైంగికంగా వేధించిన సంద ర్భంలో అతనిపై ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో పోక్సో, బిఎన్ఎ స్ చట్టాల కింద కేసు నమోదు చేసినట్లు షీ టీం బృందం ఇ న్చార్జ్ బి.సుశీల తెలియజేశా రు. నిందితుడు ప్రతిరోజు ఈ 10 సంవత్సరాల మైనర్ బా లికతో లైంగికంగా వేధిస్తూ అస భ్యకరంగా ప్రవర్తించడం జరు గుతుందని తెలిపారు. మహి ళలు విద్యార్థిని, విద్యార్థులు ఎ లాంటి అసౌకర్యం కలిగిన, లైం గిక వేధింపులకు గురైన, ఆది లాబాద్ షీ టీం బృందం అండ గా ఉంటుందని తెలిపారు. షీ టీం ని సంప్రదించాలంటే 871 2659953 నెంబర్ కి ఫోన్ ద్వా రా సంప్రదించవచ్చని, సమా చారం కూడా అందించవచ్చని అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం బృంద సభ్యులు వాణి శ్రీ, మహేష్ సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

# పోలీసులు చర్యలు తీసుకోవాలి

**టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు**




**మందమర్రి , జూన్ 24(ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణానికి చెందిన కాంగ్రెస్ నేత సోమవారం సోషల్ మీడియా వేదికగా సూర్య పత్రిక రిపోర్టర్ మడ్డి వేణుగోపాల్ తో పాటు ఇతర జర్నలిస్టులు, పత్రికల పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ వర్కింగ్ జనరేషన్ ఫెడరేషన్ టీ.డబ్ల్యూ.జే.ఎ.ఫ్ జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు అన్నారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్ వేదికగా మంగళవారం నిర్వహించిన సమావేశంలో మధు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుడి వ్యాఖ్యలకు నిరసనగా పట్టణంలోని పాత్రికేయులు నిర్వహిస్తున్న పోరాటానికి సంఘం తరపున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్యలో వారధిగా ఉంటూ, ఎన్నో కష్టనష్టాలను ఓర్చి, ప్రజా సమస్యలను అధికార వర్గాల దృష్టికి తీసుకువెళ్లి, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో నిస్వార్థంగా సేవ చేస్తున్న జర్నలిస్టులను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం సరైనది కాదన్నారు. జిల్లాలో ఏ జర్నలిస్టునైనా కించపరిచేలా, భయభ్రాంతులకు గురి చేసేలా వ్యవహరించిన, ఇతర ఇబ్బందులకు గురిచేసిన ఫెడరేషన్ వారికి మద్దతుగా ఉంటూ, పోరాటం చేస్తుందని తెలిపారు. జర్నలిస్టుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన వారిని ఉపేక్షించేది లేదని, ప్రభుత్వాలు సైతం వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని, ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు కామెర వెంకటస్వామి, కోశాధికారి సబ్బని భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శానగొండ శ్రీనాథ్, జాయింట్ కార్యదర్శి జి సురేందర్, నాయకులు సుమన్, నరేష్, సతీష్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పక్కదారి పడుతున్న సన్న బియ్యం

- బ్రాండెడ్ రైస్ పేరుతో ప్రభుత్వ రాయితీ బియ్యాన్ని అమ్ముతున్న ఘరానా మోసగాళ్లు అరెస్ట్
- జైశ్రీరామ్, ఇతర బ్రాండ్ల పేరు గల బ్యాగులలో పిడిఎస్ రైస్ నింపి, ప్రజలకు అధిక ధరలకు అమ్ముతున్న మోసగాళ్లు
- ఆదిలాబాద్ ఒకటో పట్టణ పో లీస్ స్టేషన్ లో 79 క్వింటాళ్ల 30కిలోల రాయితీ బియ్యం స్వాధీనం
- నూతన పద్ధతులతో ప్రజలను బురిడీ కొట్టిస్తున్న నేరగాళ్లు
- ముగ్గురిపై ఆదిలాబాద్ ఒకట వ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు, ఇద్దరి అరెస్ట్
- పిడిఎస్ రైస్ అమ్మే నేరస్తులపై సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేయబడ తాయని హెచ్చరిక
- పిడిఎస్ రైస్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్





**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 24, (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం అక్రమ వ్యాపారాన్ని అరికట్టేందుకు అనేక రకాలుగా ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ అక్రమార్కులు ఎత్తుకుపోఎత్తు చేస్తూ అక్రమాలకు పాల్పడుతూనే ఉన్నారు ఏకంగా సన్నబియ్యానికి పెసరపెట్టారు గతంలో దొడ్డు బియ్యం అనేకమంది పేదలు తినక కుండా వాటిని బ్లాక్ మార్కెట్లో విగ్రహించి మార్కెట్లో సన్న బియ్యం కొనుగోలు చేసేవారు అయితే ఇది గ్రహించిన ప్రభుత్వం నేరుగా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుంది అయితే అక్రమార్కులు దీని ని అలసిగా చేసుకొని ఎత్తుకు పై ఎత్తు వేసి సన్న బియ్యం ను కూడా అక్రమంగా స్మగ్లింగ్ చేస్తున్నారు ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లి విక్రయిస్తున్నారు అంతేకాదు బ్రాండెడ్ ముసుగులో ఈ సబ్సిడీ బియ్యం నింపి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. పో లీసులు ఓ సంచలనం రేకెత్తిం చే ఆసక్తి కర ఘటన ను వెలు గులోకి తీసుకొచ్చారు. ప్రభు త్వం ప్రజలకు సన్న బియ్యా న్ని అందిస్తున్న సమయం లో అక్రమార్కులు తమదైన శై లిలో ప్రజలను మోసం చేస్తూ వివిధ అక్రమాలకు పాల్పడు తున్న నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో ఇరువురు వ్యా పారులు రాయితీ బియ్యాన్ని పలు బ్రాండెడ్ బియ్యం సంచు లలో నింపి ప్రజలకు అధిక డ బ్బుకు విక్రయిస్తూ మోసం చే స్తున్న సంఘటనలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ కి వి శ్వసనీయ సమాచారం రాగా ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి తనిఖీ చేయగా శివాజీ చౌక్ లో ఇద్దరి వ్యాపారుల దుకాణాల లో, దాదాపు 80 క్వింటాళ్ల రా యితీ బియ్యాన్ని ప్రజలకు,దు కాణాలలో అమ్ముతున్న బి య్యాన్ని జిల్లా పోలీసులు స్వా ధీనం చేసుకొని ఇద్దరిపై ఆదిలా బాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టే షన్లో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ రాయితీ బియ్యం దాదాపు 326 బ్యాగుల్లో 79.3 0 క్వింటల్లా బియ్యం ఉంది.

నిందితుల వివరాలు

గూగుల్వర్ రాజేశ్వర్ గణపతి, రజిత కిరాణా, శివాజీ చౌక్., షేక్ అయూబ్ %ం/శీ% షేక్ ఖాసిం, ఆంధ్ర కిరాణా, శివాజీ చౌక్, షేక్ అస్లాం(పరారీ) , చిలుకూరి లక్ష్మీ నగర్, అదిలాబాద్. ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న పథకాన్ని దుర్వినియోగం చేస్తున్న ప్రతి ఒకరిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రాయితీ బియ్యాన్ని అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ రాయితీ బియ్యం మార్కెట్లో చలామణి లో ఉన్న మంచి బ్రాండ్లు జైశ్రీరామ్, గోల్డెన్ సైకిల్ బ్రాండ్, సూర్య తేజ, మధురం, దీపం, గీతాంజలి, వైట్ ప్లాటినం, శ్రీ దత్త అనే పేర్లతో బ్యాగులను సృష్టించి అందులో పిడిఎస్ రైసు నింపి, మిషన్ తో సీల్ వేసి, అధిక ధరలకు విక్రయిస్తూ, ప్రజలను బురిడీ కొట్టిస్తున్న నేరగాళ్లు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పిఎల్ జీవన్ రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖర్, వన్టౌన్ సీఐ బి సునీల్ కుమార్, ఎస్సై అశోక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా రైతు భరోసా సంబు రాలు

### రైతులతో నేరుగా సిఎం ముఖా ముఖి
### పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 24, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయం కింద రైతు భరోసా పథకంను ప్రారంభించిన సందర్భంగా ఉ మ్మడి జిల్లాలో ఘనంగా రైతు భరోసా సంబరాలు జరుపు కు న్నారు. రైతు వేదికలలో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసి వీడియో కాన్ఫరె న్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి రైతులతో ముఖా ము ఖిగా మాట్లాడారు. గత ఎన్నిక ల ముందు ఇచ్చిన హామీ మేర కు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయం కింద ఎక రానికి రూ 12000 చొప్పున ఇ స్తామని హామీ ఇచ్చి దానిని అ మలు చేస్తుంది. ఎప్పుడు లేని విధంగా గత తొమ్మిది రోజులలో 9000 కోట్లు రైతుల ఖాతాల్లో ఒకేసారిగా జమ చే సినందుకు హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పెద్ద ఎత్తున జిల్లాలో సంబురాలు జ రుపుకున్నారు. మంగళవారం గుడిహత్నూర్ మండలం సీతా గొంది రైతు వేదికను పచ్చని తో రణాలతో అలంకరించి పండు గ వాతావరణంలో



ముఖ్య మంత్రి ముఖాముఖీ కార్యక్ర మానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు .ఈ కార్యక్ర మానికి రైతులు హాజరై రైతు భరోసా రైతుల ఖాతాలో జమ చేయడం ఆనందం వ్యక్తం చే స్తూ వారి మాటల్లో తెలియజే శారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమంలో భాగంగా ప్రవేశ పెట్టిన "రైతు భరోసా" పథకం కింద 9 రోజుల్లో రాష్ట్రవ్యాప్తం గా 9,000 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం హైదరాబాద్ లో నిర్వహిస్తున్న "రైతు భరోసా సంబరాలలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, రైతులతో నిర్వ హించే ముఖాముఖి కార్యక్ర మానికి కలెక్టర్ రాజర్షి షా, సీ తాగొంది రైతువేధిక నుండి పా ల్గొని ముఖ్యమంత్రి సందేశాన్ని వీక్షించారు.జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, ఇతర అధికారు లు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచి వాలయం నుండి రైతు నేస్తం కార్యక్ర మంలో భాగంగా రాష్ట్రం లోని 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అను సం ధానంతో రైతు పండుగను ఉ ద్దేశించి రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులతో కలిసి ఇంది రమ్మ, రైతు భరోసా, రైతుల రుణమాఫీ పై రైతులతో సమా వేశం నిర్వహించారు. ఈ కా ర్యక్రమాన్ని జిల్లాలోని 49 రై తునేస్తం రైతువేదికలలో పం డుగ వా తావరణం లో 300 మందీ రైతులతో పండుగ వా తావరణం లో విజయవంతం గా నిర్వహించారు. రైతు భరో సా పథకం లో భాగంగా 1,63,237 రైతులకి గాను 332.48 కోట్లు రైతుల ఖాతా లో జమ చేయడం జరిగింది

---

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి



**నార్నూర్ జూన్ 24(ప్రజా జ్యోతి)** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు మంగళవారం జిల్లా పరిషత్ పాఠశాలలో తనిఖీ చేశారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యేలా చదువు బోధించాలన్నారు ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల ఉచితంగా అందిస్తుందన్నారు పుస్తకాలు కాపీలు బట్టలు మెడికల్ క్యాంపు ప్రైవేట్ దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉంది అన్నారు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని విద్యార్థులతో ప్రేమగా మాట్లాడాలన్నారు ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని కోరారు .

## రైతులకు రైతు భరోసా అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు సోమ భీమరెడ్డి
### ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్

**లక్ష్మణ చాంద, జూన్ 24 ( ప్రజా జ్యోతి)** రైతులకు రైతు భరోసా నిధులను అందించడమే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని నిర్మల్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు సోమ భీమరెడ్డి, ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రోజున స్థానిక రైతు వేదికలో రైతు భరోసా లబ్ధిదారులతో కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి విజయోత్సవ సంబురాలను జరుపుకున్నారు. వారు మాట్లాడుతు తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తొమ్మిది రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేసి చివరి గుంట భూమి వరకు రైతులకు పంట పనులు ప్రారంభానికి ముందే రైతు భరోసా నిధులను జమ చేసి అందించిన ఘనత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. రానున్న రోజులలో డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పార్టీ కార్యకర్తలు అందరూ కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రాం రెడ్డి, డిసిసిబి ఉపాధ్యక్షులు రఘునందన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్నాల రాజేశ్వర్, మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్, పీసీసీ సభ్యులు సాద సుదర్శన్, మాజీ వైస్ ఎంపీపీ కోండ్ర నరేష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు సమ్మెట రవి, ఠాకూర్ కిరణ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, సుంకర సురేష్ కాంగ్రెస్ నాయకులు సుంకరి గంగయ్య, ముద్ర బోయిన వినేష్, సిరిపురం నాగేష్, బిట్లింగు



రజనీకాంత్, అట్ల రాంరెడ్డి, కల్లెడ భూమన్న, బిరుకుల నర్సయ్య, గురాల లింగారెడ్డి, సిర్ర లింగన్న, మండల మైనారిటీ నాయకులు అజ్గర్, కలీం ఆయా గ్రామాల రైతులు యూత్ కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

---

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వేగం పెంచాలి

### వనమహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలి
### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్24 ,( ప్రజాజ్యోతి ).** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వేగం పెంచాలని, వనమహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖల సమక్షంలో జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, వనమహోత్సవ కార్యక్రమంలో లక్ష్యంగా తీసుకున్న మొక్కల నాటింపునకు సిద్ధంగా ఉండాలని, భూభారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఆయిల్ పామ్ సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని, టిబి నిర్మూలనకు టిబి ముక్త భారత్



లక్ష్యం సాధించాలన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 69.55 లక్షల మొక్కల నాటే లక్ష్యంతో ప్రణాళిక రూపొందించామని, గ్రామాల్లో ఖాళీ ప్రదేశాల్లో గుంతలు తవ్వించి మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలని సూచించారు. 4500 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. వానాకాలం దృష్ట్యా ఎరువుల కొరత లేకుండా మండల స్థాయిలో నిల్వలపై రోజువారీగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ పూర్తయిన వెంటనే గ్రౌండింగ్ చేసి, యాప్‌లో నమోదు చేయాలని అధికారులను సూచించారు. వర్షాకాల వ్యాధుల నివారణకు వైద్య బృందాలు, ఫాగింగ్, ఆయిల్ బాల్స్, గంబూషియా చేపల వాడకం, ఫ్రైడే డ్రైడే వంటి చర్యలు నిరంతరం కొనసాగించాలని సూచించారు. ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, పరీక్షా కిట్లు సిద్ధంగా ఉంచాలని, అధిక డెంగ్యూ కేసులు వచ్చిన ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. భూభారతి రెవెన్యూ సదస్సులను విజయవంతంగా నిర్వహించామని, మిగిలిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి అవసరమైన నోటీసులు సిద్ధం చేయాలని సూచించారు. సి ఎం ఆర్ రైస్ వేగవంతంగా పూర్తి చేసేలా తహసీల్దార్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల స్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిశోర్ కుమార్, డీఎఫ్ఓ నాగినిబాను, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, జెడ్పీ సీఈవో గోవింద్, డీపీఓ శ్రీనివాస్, ఇన్‌చార్జ్ డీఆర్‌డీవో నాగవర్ధన్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజేందర్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.